1st Year Happy Work Anniversary.


RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 03 సంచిక : 148
శుక్రవారం 05 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



## విశాఖ పర్యటనలో సైకిల్‌పై ప్రయాణిస్తా...

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా టీడీపీ సైకిల్ యాత్ర
- విశాఖలో సైకిల్ యాత్రలో పాల్గొననున్న సీఎం చంద్రబాబు
- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని చాటడమే లక్ష్యం
- ఇంధన సంక్షోభం దృష్ట్యా సైకిల్ వాడకం పెంచాలని పిలుపు
- 'నా దేశం - నా బాధ్యత'గా ఇంధనం తగ్గించాలని సూచన

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 04)**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ ఒక మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు రేపు (జూన్ 5) రాష్ట్రవ్యాప్తంగా 'సైకిల్ యాత్ర' నిర్వహించనున్నట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు విశాఖపట్నంలో హెలిప్యాడ్ నుంచి తన విడిది కేంద్రం వరకు సైకిల్‌పై ప్రయాణిస్తారని ఆయన తెలిపారు. ▶మిగతా 2లో

## బ్రిడ్జ్ స్పోర్ట్ కోటాలో ఎవరికీ ఉద్యోగం ఇవ్వలేదు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 04)**



బ్రిడ్జ్ స్పోర్ట్ కోటా కింద డీఎస్సీలో ఎవరికీ ఉద్యోగం ఇవ్వలేదని హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. 'ఇష్టానుసారం ఆరోపణలతో గుడ్డకాల్చి ముఖాన వేస్తే, తుడుచుకుంటామని అనుకుంటున్నారు. గుడ్డ కాల్చింది ఎవరు? ఎందుకు కాల్చారు? దానివెనుక ఉద్దేశం ఏమిటి? అన్నీ బయటకు తీస్తాం. తప్పుడు ప్రచారాలు చేస్తే క్రిమినల్ కేసులు పెడతాం' అని మంత్రి పేర్కొన్నారు. అనిత బుధవారం సచివాలయంలో విలేకర్లతో మాట్లాడారు. కేంద్ర ప్రొఫెషనల్ అండ్ ట్రైనింగ్ శాఖ కొన్ని క్రీడలను ఆథరైజ్డ్‌గా తీసుకోవచ్చని జాబితా ఇస్తుందని, అందులో బ్రిడ్జి స్పోర్ట్ కూడా ఉందని పేర్కొన్నారు. ఈ బ్రిడ్జ్ స్పోర్ట్ 2018, 2022 ఆసియా క్రీడల్లో ఉందని, మన దేశస్థుడికి ఇందులో కాంస్య పతకం కూడా వచ్చిందని తెలిపారు. ఇప్పుడు అంతర్జాతీయ ఒలింపిక్ అసోసియేషన్ ఈ క్రీడలో కొన్ని మార్పులు, చేర్పులు చేసేందుకు చూస్తోందని చెప్పారు. బొత్స సత్యనారాయణ వంటి సీనియర్ నాయకుడు కూడా బ్రిడ్జ్ స్పోర్ట్ కోసం ఏమీ తెలియకుండా.. జగన్ ఏది చెబితే అది మాట్లాడుతున్నారని విమర్శించారు. 'క్రీడల కోటాలో ఎంపికైన వారి ధ్రువపత్రాలు బయటపెట్టాలని కోరారు. ▶మిగతా 2లో

## విశాఖలో ఎలక్ట్రానిక్ కాంపొనెంట్
### అసెంబ్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 04)**



విశాఖపట్నంలో ఎలక్ట్రానిక్ కాంపోనెంట్ అసెంబ్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని మంత్రి లోకేశ్ ఎలిమెంట్ గ్రూప్ ప్రతినిధులను కోరారు. భారత్‌లో విస్తరిస్తున్న డిజిటల్ రవాణా, బ్యాంకింగ్ కార్డ్ వ్యవస్థలకు అవసరమైన సురక్షితమైన ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్‌లు, స్మార్ట్ కార్డ్ మైక్రోచిప్‌ల తయారీకి అవకాశం ఉందని పేర్కొన్నారు. రష్యా పర్యటనలో భాగంగా ఎలిమెంట్ గ్రూప్ ప్రెసిడెంట్ ఖజోవ్ ఒలెగ్ నేతృత్వంలోని బృందంతో మంత్రి లోకేశ్ బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈవీ పవర్ ట్రెయిన్, సోలార్ కన్వర్టర్ మార్కెట్లకు సరఫరా చేసేందుకు భాగస్వామ్య సంస్థలతో కలిసి నెల్లూరులో సిలికాన్ కార్బైడ్, పవర్ సెమీ కండక్టర్ పరికరాల తయారీ విభాగాన్ని ఏర్పాటు చేయండి. స్థానిక ఆటోమోటివ్, అసెంబ్లింగ్ వ్యవస్థలను ఆటోమేషన్ చేసేందుకు ఇప్పటికే శ్రీసిటిలో ఉన్న తయారీ దిగ్గజ సంస్థలకు సమీపంలో సర్వో మోటార్ జాయింట్ ఇండస్ట్రియల్ మోటార్ ప్రొడక్షన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటు కాబోతోంది. అక్కడ రోబోటిక్స్ సేవల కోసం ఎలిమెంట్ గ్రూప్ రోబోటిక్స్, ఆటోమేషన్ డివిజన్ ▶మిగతా 2లో

## త్వరలో జీవవైవిధ్య సూచీ నివేదికలు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 04)**



విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప నగరాల జీవవైవిధ్య సూచీ నివేదికలను త్వరలో విడుదల చేయనున్నట్లు రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఛైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, సభ్య కార్యదర్శి పి.రామకృష్ణ వెల్లడించారు. సముద్ర జీవరాశుల యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ (ఏబీఎస్) పర్యవేక్షణకు నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ నిపుణుల కమిటీతో పాటు రాష్ట్రస్థాయిలో మత్స్య సంపద జాబితా రూపొందించడానికి మరో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. విజయవాడలో బుధవారం రాష్ట్ర జీవవైవిధ్య మండలి (ఏపీఎస్‌బీబీ) సమావేశం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ప్రగతిపై ప్రత్యేక కార్యాచరణ ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా జీవవైవిధ్య పార్కుల అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. ఆర్థిక వృద్ధిలో భాగంగా ఐదేళ్ల సగటుతో పోలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఏపీఎస్‌బీబీ ద్వారా 200% ఆదాయం సాధించడం గొప్ప మైలురాయి అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పర్యావరణ, మున్సిపల్, అటవీ, వ్యవసాయ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ, పశుసంవర్ధక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమరావతిపై జగన్ వ్యాఖ్యలు నవ్వొచ్చేలా ఉన్నాయి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 04)**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అమరావతి ప్రాంతంలో రైతుల మధ్య విభేదాలు సృష్టించి, రాజధాని ప్రాంతాన్ని అస్థిరపరచాలని వైసీపీ కుట్రలు చేస్తోందని ఆయన ఆరోపించారు. అమరావతిలో పర్యటించిన మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. "వైసీపీ కావాలనే రైతులను రెచ్చగొడుతూ గొడవలు పెట్టాలని చూస్తోంది. ఇప్పుడు అమరావతిపై కమిటీలు వేస్తామనడం నవ్వొచ్చేలా ఉంది. ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్ క్షేత్రస్థాయి ▶మిగతా 2లో

## పవన్ కల్యాణ్‌పై తెలంగాణ నాయకుల వ్యాఖ్యలు సరికాదు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 04)**

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై తెలంగాణలో కొందరు నాయకులు చేసిన వ్యాఖ్యలు సరికాదని, అలాంటివి మాట్లాడి లేనిపోని సమస్యలు సృష్టించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. "రాష్ట్ర విభజన జరిగి పన్నెండేళ్లయి పోయింది. ఆయా రాష్ట్రాల అభివృద్ధిలో ఎవరి పాత్ర ఎంతో ప్రజలకు తెలుసు. జరిగిన అభివృద్ధిని చెడగొట్టకుండా లాజికల్‌గా ముందుకు తీసుకెళ్లడమే ఇప్పుడు మనం చేయాల్సింది. ప్రజలకు మంచి చేయడంలో పోటీపడాలే తప్ప... విభేదాలు తీసుకురాకూడదు. రెండు ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరగాలి. తెలంగాణలోని కొందరు నాయకులు ఇప్పుడలా మాట్లాడి విద్వేషాలు రెచ్చగొట్టాలనుకోవడం సరికాదు" అని బుధవారం విలేకరుల సమావేశంలో చంద్రబాబు తెలిపారు. "నేను తమిళనాడులో ఎన్నికల ప్రచారం చేశాను. డీకే శివకుమార్ సహా కర్ణాటక నాయకులు, జాతీయ నాయకులు చాలామంది ▶మిగతా 2లో

## ఇరాన్ యుద్ధం సెగ.. భారత ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు కేంద్రం కీలక నిర్ణయం?

- ఇరాన్ యుద్ధ ప్రభావం తగ్గించేందుకు కేంద్రం చర్యలు
- ప్రభుత్వ సెక్యూరిటీలపై క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ రద్దు చేసే యోచన
- ఆదాయపు పన్ను చట్ట సవరణకు ఆర్డినెన్స్ తెస్తున్నట్లు సమాచారం
- స్టాక్ మార్కెట్ల నుంచి రూ.2.5 లక్షల కోట్లు ఉపసంహరించుకున్న విదేశీ మదుపర్లు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 04)**

ఇరాన్ యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది. ఈ ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ కీలక అడుగు వేసినట్లు తెలుస్తోంది. దేశంలోకి విదేశీ పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించడమే లక్ష్యంగా సంచలన నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు ప్రధానమంత్రి ▶మిగతా 2లో

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు.. ప్రాంతీయ పార్టీలతో కేంద్రం రహస్య సంప్రదింపులు!

- ప్రాంతీయ పార్టీలతో కేంద్రం సంప్రదింపులు
- గతంలోని వ్యతిరేకతను దృష్టిలో ఉంచుకొని ఆచితూచి అడుగులు
- ఏకాభిప్రాయం కోసం ముందస్తు చర్చలు




**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 04)**

నియోజకవర్గాల పునర్విభజన బిల్లును మరోసారి తెచ్చే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. 2029 లోక్‌సభ ఎన్నికల కంటే ముందే ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి కసరత్తు చేస్తోందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఇది సున్నితమైన అంశం కావడంతో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రాజకీయంగా ఏకాభిప్రాయం సాధించాలని ప్రభుత్వం ▶మిగతా 2లో

## పవన్ కల్యాణ్ కు మరోసారి అస్వస్థత..!

- కేబినెట్ సమావేశంలో వెన్నునొప్పితో బాధపడ్డ పవన్
- మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయం నివాసానికి వెళ్లిపోయిన వైనం
- గత నెలలో కూడా అనారోగ్య సమస్యలతో బాధపడ్డ పవన్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 04)**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. అమరావతిలో జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం నుంచి ఆయన ఉన్నట్టుండి మధ్యలోనే వెళ్ళిపోవడం

2

## డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 04)**

డీఎస్సీ-2025 అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని మాజీ ముఖ్యమంత్రి జగన్ డిమాండ్ చేశారు. అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరగకపోతే వైకాపా అధికారంలోకి రాగానే ఈ వ్యవహారంపై పునర్విచారణ జరిపిస్తామని చెప్పారు. నష్టపోయిన అభ్యర్థుల కేసుల పరిశీలన కోసం ప్రత్యేకంగా కమిషన్ వేస్తామని తెలిపారు. '1:1 దామాషాలో వచ్చిన వారిలో ధ్రువీకరణ పత్రాలు అన్నీ సరిగా ఉన్నా పోస్టింగ్ రాని ▶మిగతా 2లో

## మొదటి పేజీ తరువాయి

## విశాఖ పర్యటనలో సైకిల్‌పై ప్రయాణిస్తా

గురువారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు. "ప్రపంచం నేడు వాతావరణ మార్పులు, పెరుగుతున్న కాలుష్యం, తగ్గుతున్న పచ్చదనం వంటి అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. పర్యావరణాన్ని కాపాడటం కేవలం ప్రభుత్వాల బాధ్యతే కాదు, ఇందులో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరం. ఈ ఆలోచనతోనే పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు టీడీపీ సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టింది" అని ఆయన వివరించారు. సైకిల్ వినియోగం వల్ల కాలుష్యం, ఇంధన వినియోగం తగ్గడమే కాకుండా ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని పల్లా పేర్కొన్నారు. చిన్న ప్రయత్నాలే పెద్ద మార్పులకు నాంది పలుకుతాయని, రేపు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తమ రోజువారీ కార్యక్రమాలకు సైకిళ్లను వినియోగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటాలని ఆయన పిలుపునిచ్చారు. పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న యుద్ధ పరిస్థితుల కారణంగా మన దేశంలో ఇంధన సంక్షోభం ఏర్పడిందని, అందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన "నా దేశం - నా బాధ్యత" నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పల్లా సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంధన వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించుకోవడం ద్వారా ఇంధన సంక్షోభాన్ని, వాతావరణ కాలుష్యాన్ని అధిగమించవచ్చన్నారు. ఇంధన సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకునే ఈసారి మహానాడు కార్యక్రమాన్ని హైబ్రిడ్ విధానంలో నిర్వహించామని, సుమారు 24 లక్షల మంది కార్యకర్తలు డిజిటల్ వేదికగా హాజరై విజయవంతం చేశారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో పార్టీ శ్రేణులు, ప్రజలు సైకిల్ యాత్రలో భాగస్వాములై పర్యావరణ పరిరక్షణకు 'నేను సైతం' అంటూ ముందుకు రావాలని కోరారు.

## బ్రిడ్జ్ స్పోర్ట్ కోటాలో ఎవరికీ ఉద్యోగం ఇవ్వలేదు

మేం ఎటువంటి తప్పుచేయలేదు కాబట్టే.. ప్రజలందరికీ తెలిసేలా ఆయా ధ్రువపత్రాలు పబ్లిక్ డొమైన్‌లోపెట్టాం. దీనికి కూడా రాద్ధాంతం చేస్తూ, శాప్ అధికారులు రాత్రివరకు ఎందుకు పనిచేశారని ప్రశ్నిస్తున్నారు. హారిజంటల్ రిజర్వేషన్ జీవో-77ని 2022లో గత ప్రభుత్వమే తీసుకొచ్చింది. నాడు సచివాలయ ఉద్యోగులను ఈ రిజర్వేషన్ ద్వారానే తీసుకున్నారు. ఇప్పుడు అదే విధంగా ఎంపిక జరిగింది' అని హోంమంత్రి అనిత తెలిపారు.

**భారత ప్రభుత్వం 'బ్రిడ్జ్'ను అధికారికంగా గుర్తించింది: శాప్**

ఉద్యోగ నియామకాల ప్రక్రియలో క్రీడాకోటా కింద పరిగణనలోకి తీసుకొనేందుకు కేంద్రం గుర్తించిన 65 క్రీడల్లో బ్రిడ్జ్ ఒకటని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) తెలిపింది. బ్రిడ్జ్.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన చట్టబద్ధమైన క్రీడ అని కేంద్రం స్పష్టం చేసిందని పేర్కొంది. 2018లో ఇండోనేసియాలో నిర్వహించిన ఆసియా క్రీడల్లో దీన్ని ప్రవేశపెట్టారని వెల్లడించింది.

## విశాఖలో ఎలక్ట్రానిక్ కాంపొనెంట్ అసెంబ్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయండి

ఏర్పాటు చేయండి. కమ్యూనికేషన్, నావిగేషన్, ఏరోస్పేస్, ఆన్‌బోర్డ్ టెలిమెట్రీ సిస్టమ్‌ల కోసం మాడ్యులర్ కాంపోనెంట్‌లపై దృష్టి సారించి.. వైజాగ్ హైటెక్ కారిడార్‌లో మైక్రో ఎలక్ట్రానిక్స్ డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయండి. అమరావతి స్మార్ట్ సిటీ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా స్మార్ సిటీ హార్డ్‌వేర్, ఐవోటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంటిగ్రేషన్ చేపట్టాల్సి ఉంది. ఇందులో భాగంగా అమరావతి రాజధాని నిర్మాణానికి ఎలిమెంట్ గ్రూప్ ఆధ్వర్యంలో లోకలైజ్డ్ మైక్రో కంట్రోలర్లు, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హార్డ్‌వేర్ సరఫరా చేసే అంశాన్ని పరిశీలించాలి' అని లోకేశ్ ప్రతిపాదించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజా రవాణా వ్యవస్థల్లో మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్టు సెంటర్ ఒకటని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. 'రవాణా నెట్‌వర్క్ నిర్వహణ, డిజిటలైజేషన్, ప్రయాణికుల సౌకర్యం కోసం ప్రత్యేక సాంకేతిక వ్యవస్థ ఉంది. ఇక్కడ మెట్రో, బస్సులు, ట్రాలీలు, ఎలక్ట్రిక్ రైళ్లు, బైక్-షేరింగ్, స్కూటర్లు అన్నీ ఒకే వ్యవస్థ కింద ఉన్నాయి. వాటిని ఒకే మొబైల్ యాప్ ద్వారా ప్రయాణికులు సులభంగా వినియోగించుకోవచ్చు. సబర్బన్ ప్రాంతాలను ప్రధాన కేంద్రంతో అనుసంధానించే అత్యాధునిక రైలు ప్రాజెక్టు మాస్కో సెంట్రల్ డయామీటర్స్ ఇందులో అంతర్భాగంగా ఉంది. ఏఐ, సీసీ కెమెరాల ద్వారా నగరంలోని ట్రాఫిక్, భద్రతలను మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్, ట్రాన్స్‌పోర్ట్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సెంటర్లు పర్యవేక్షిస్తున్నాయి. భారత్‌లోనూ ఇలాంటి వ్యవస్థలు రావాలి' అని లోకేశ్ చెప్పారు.

## ఇరాన్ యుద్ధం సెగ.. భారత ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు కేంద్రం కీలక నిర్ణయం?

నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించినట్లు సమాచారం.

ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించనున్నారు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు పెట్టే పెట్టుబడులపై క్యాపిటల్ గెయిన్స్ పన్నును పూర్తిగా రద్దు చేయనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం విదేశీ ఇన్వెస్టర్లు 12.5 శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్‌టీసీజీ) పన్ను చెల్లిస్తున్నారు. 12 నెలల కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకునే బాండ్లు, లిస్టెడ్ షేర్లపై ఈ పన్ను విధిస్తారు. దీనికి తోడు ప్రభుత్వ బాండ్ల ద్వారా వచ్చే వడ్డీ ఆదాయంపై 20 శాతం విత్‌హోల్డింగ్ పన్ను కడుతున్నారు. గతంలో దీనిపై ఉన్న 5 శాతం రాయితీ రేటును 2023 లోనే కేంద్రం తొలగించింది. అయినా ఈ ఏడాది విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.2.5 లక్షల కోట్లు ఉపసంహరించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలను అడ్డుకునేందుకు పన్ను కోతలు విధించాలనే డిమాండ్లు వచ్చాయి. దేశ విదేశీ మారక నిల్వలను మరింత బలోపేతం చేయడానికి భవిష్యత్తులో మరికొన్ని చర్యలు చేపట్టే అవకాశం ఉంది. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి మరిన్ని నిర్ణయాలు తీసుకోవచ్చని అధికారిక వర్గాలు అంటున్నాయి. మూలధన లాభాలపై పన్నులను తగ్గించడం గురించి ఇన్వెస్టర్ల అభిప్రాయాలను వినడానికి సిద్ధంగా ఉన్నామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ప్రకటించారు. ఆమె ప్రకటన చేసిన కొద్ది రోజుల్లోనే కేంద్ర మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు రావడం గమనార్హం.

## అమరావతిపై జగన్ వ్యాఖ్యలు నవ్వొచ్చేలా ఉన్నాయి

వాస్తవాలను తెలుసుకుని మాట్లాడాలి" అని హితవు పలికారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే రోడ్లు, వంతెనలు, భవనాలు, పైప్‌లైన్ల నిర్మాణం జరిగిపోయిన తర్వాత.. మళ్లీ రైతులకు భూములు తిరిగి ఇచ్చేస్తామంటూ వైసీపీ చెప్తున్న మాటల్లో ప్రాక్టికాలిటీ ఎక్కడుందని ఆయన ప్రశ్నించారు.

రాజధాని ప్రాంతంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో మంత్రి పరిశీలించారు. కొండవీటి వాగు అభివృద్ధి పనులతో పాటు.. చీ9, చీ8, చీ7 రోడ్లపై ఈ వాగుపై నిర్మిస్తున్న ప్రధాన వంతెనల ప్రగతిని ఆయన సమీక్షించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, వంతెనల కింద నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డుకువలు లేకుండా నిలిచిపోయిన మట్టిని తక్షణమే తొలగించాలని అధికారులను ఆదేశించారు. అలాగే అవసరమైన చోట్ల కొండవీటి వాగును మరింత వెడల్పు చేయాలని చెప్పారు. వీటితో పాటు నీరుకొండ వద్ద నిర్మిస్తున్న జలాశయం పనులను కూడా ఆయన పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి సవాళ్లు ఎదురైనా తట్టుకునేలా, నిర్దేశిత గడువులోగా రాజధాని పనులన్నింటినీ పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## మళ్లీ డీలిమిటేషన్ బిల్లు.. ప్రాంతీయ పార్టీలతో కేంద్రం రహస్య సంప్రదింపులు!

యత్నిస్తున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. ఈ సంప్రదింపుల్లో భాగంగా కేంద్రం ఇప్పటికే తమిళనాడుకు చెందిన డీఎంకేతో పాటు పలు కీలక ప్రాంతీయ పార్టీలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో ఉన్న లోక్‌సభ స్థానాల సంఖ్య 1971 జనాభా లెక్కల ఆధారంగానే చేసి ఉంది. ఆ గడువు ముగియనుండటంతో కొత్తగా పునర్విభజన చేపడితే జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు సీట్లు పెరిగి, జనాభాను నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలు రాజకీయంగా నష్టపోతాయనే తీవ్ర ఆందోళనలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అందరికీ ఆమోదయోగ్యమైన ఫార్ములాను రూపొందించేందుకు కేంద్రం యత్నిస్తోందని సమాచారం.

నిజానికి ఇటీవలే కేంద్ర ప్రభుత్వం నియోజకవర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంటు ముందుకు తీసుకువచ్చింది. అయితే ఆ సమయంలో ప్రాంతీయ పార్టీల నుంచి, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఫలితంగా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై పార్లమెంటులో వ్యతిరేకంగా ఓటు వేయడంతో బిల్లు వీగిపోయింది. దీన్ని దృష్టిలో పెట్టుకునే.. ఈసారి బిల్లును నేరుగా సభలో పెట్టకుండా, ముందుగానే విస్తృత అవగాహన కుదిరిన తర్వాతే తదుపరి అడుగు వేయాలని కేంద్రం భావిస్తోందని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలుస్తోంది.

## పవన్ కల్యాణ్ కు మరోసారి అస్వస్థత..!

చర్చనీయాంశంగా మారింది. కేబినెట్ భేటీ కొనసాగుతున్న సమయంలో పవన్ కల్యాణ్‌కు తీవ్రమైన వెన్నునొప్పి రావడంతో... ఆయన సమావేశం నుంచి నిష్క్రమించి, నేరుగా మంగళగిరిలోని తన క్యాంప్ ఆఫీస్ నివాసానికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. గత నెలలో కూడా పవన్ కల్యాణ్ అనారోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కోలుకుని మళ్లీ యథావిధిగా ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్నారు. అయితే, తాజాగా మరోసారి ఆయన ఇలా కేబినెట్ భేటీలోనే అస్వస్థతకు లోనుకావడం జనసేన కార్యకర్తలను, ఆయన అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పవన్ త్వరగా కోలుకోవాలని జనసేన శ్రేణులు, ఇటు ఆయన శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు.

## డీఎస్సీ అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలి

వారికి వైకాపా అధికారంలోకొచ్చాక న్యాయం చేస్తాం. అవసరమైతే అదనపు పోస్టులను సృష్టించి అందరికీ ఇస్తాం. అప్పట్లోగా నష్టపోయిన అభ్యర్థుల తరపున వైకాపానే న్యాయ పోరాటం చేస్తుంది' అని ప్రకటించారు. బుధవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో కొందరు డీఎస్సీ అభ్యర్థులతో సమావేశమై మాట్లాడారు. 'డీఎస్సీ-2025 నియామక నోటిఫికేషన్ నుంచి, నియామకపత్రాల అందజేత వరకు పలు అవకతవకలు జరిగాయి. కావాల్సిన వారికి పేపర్ లీక్ చేశారు. క్రీడా కోటా కింద ఎలాంటి పరీక్ష లేకుండా నియామకాలు చేపట్టనున్నట్లు మొదట ఒక జీఓ తీసుకువచ్చారు.. వారు ముందే మాట్లాడుకున్నవారికి ఆ జీఓతో ఉద్యోగాలు ఇచ్చేసుకున్నారు. తర్వాత ఆ జీఓను మార్చి స్పోర్ట్స్ కోటా అయినా సరే టెట్ అర్హత పొంది ఉండాలి, డీఎస్సీ రాయాల్సిందే అని కొత్త జీఓ ఇచ్చారు. ఎంపికైన వారిని ధ్రువీకరణ పత్రాల పరిశీలన కోసమని 1:1 దామాషాలో పిలిచి, అన్నీ సక్రమంగా ఉన్నా అనేకమందికి ఉద్యోగాలు ఇవ్వలేదు. ఫస్ట్‌ర్యాంకు వచ్చినోడికి ఉద్యోగం ఇవ్వలేదు.. ఇలాంటివి ఎన్నో చేశారు' అని ఆరోపించారు. డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని కొందరు అభ్యర్థులు జగన్‌కు తెలిపారు. జాతీయస్థాయి క్రీడల్లో బంగారు పతకం సాధించిన అభ్యర్థులను కాదని అనర్హులకు పోస్టింగ్ ఇచ్చారని, ధ్రువీకరణ పత్రాల పరిశీలన కోసం 1:1 దామాషాలో పిలిచి తమ సర్టిఫికెట్లను పరిశీలించాక మీరు ఎంపికయ్యారని చెప్పారని.. తర్వాత సెలక్షన్ జాబితాలో తమ పేర్లు లేవని మరికొందరు వాపోయారు. హారిజంటల్ రిజర్వేషన్ పేరుతో అడ్డగోలుగా చేశారని ఆరోపించారు.

## పవన్ కల్యాణ్‌పై తెలంగాణ నాయకుల వ్యాఖ్యలు సరికాదు

అక్కడికి వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్‌తో పాటు, బీఆర్ఎస్ కూడా ఉంది. బీఆర్ఎస్ జాతీయ పార్టీ అంటూ ఆంధ్రప్రదేశ్‌లోనూ ఆ పార్టీ శాఖ పెట్టారు. విస్తరిస్తామన్నారు. తెలంగాణ నాయకులు ఇప్పుడు ఎందుకు అలా మాట్లాడుతున్నారో నాకు అర్థం కావట్లేదు. అమెరికా, ఆస్ట్రేలియా, బ్రిటన్.. ఇలా ప్రపంచంలోని వివిధ దేశాల్లో మనవాళ్లు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై పదవులు చేపడుతున్నారు. ప్రజలకు మంచి సేవలందించినవారు ఆయా ప్రాంతాల్లో నాయకులవుతున్నారు. మనం ప్రజలను చైతన్యం చేయడంలో పోటీపడాలి. వారికి మెరుగైన సేవలందించాలి. ఇలాంటివి మాట్లాడి లేనిపోని సమస్యలు సృష్టించడం సరికాదు" అని ఓ ప్రశ్నకు సమాధానంగా చంద్రబాబు వెల్లడించారు.

## ప్రజాసంఘాల ఆధ్వర్యంలోనే ప్రజా గాయకుడు గద్దర్ అన్న విగ్రహ ఏర్పాటు

**139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 4)**

ప్రజా గాయకుడు గద్దర్ అన్న విగ్రహ ఏర్పాటు ప్రజాసంఘాల ఆధ్వర్యంలోనే జరుగుతుందని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతి లోను , ఉద్యమాల పురిటి గడ్డ ప్రకాశం జిల్లాలో ఒంగోలు టౌన్ నందు భారీ ఎత్తున గద్దర్ అన్న విగ్రహాలు ఏర్పాటు చేస్తామని గద్దర్ అన్నకు నిజమైన వారసులు ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు అని తెలిపారు. త్వరలో రాష్ట్రంలోని ప్రజాసంఘాలలో ఉన్నటువంటి నాయకులు సమావేశమై జేఏసీగా ఏర్పడి గద్దర్ అన్న విగ్రహాల ఏర్పాటు జరుగుతుందని శ్రీనివాసులు తెలిపారు.

## హైవే పై గ్రావెల్ తొలగించి ప్రమాదం నివారించిన ఎస్ఐ వెంకటేశ్వర నాయక్



**(షణ్ముఖ వెలుగు, సీఎస్‌పురం, జూన్ 4)**

సీఎస్ పురం-పామూరు 167 జాతీయ రహదారి పై ఖమ్మంపాడు సమీపంలో రోడ్డుమధ్యలో గ్రావెల్ పడివున్నట్లు సమాచారం అందడంతో స్థానిక ఎస్ఐ ఎం వెంకటేశ్వర నాయక్ తన సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకున్నారు. రోడ్డు పై ఉన్న గ్రావెల్‌ను వెంటనే తొలగించి వాహనదారులకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు చేపట్టారు. ఎస్ఐ సకాలంలో స్పందించి ప్రమాదాన్ని నివారించడంతో వాహనదారులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## సఖి వన్ స్టాప్ సెంటర్ ఆకస్మిక తనిఖీ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 4)**

జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ ప్రాంగణంలో నడపబడుతున్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, సఖి వన్ స్టాప్ సెంటర్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వన్ స్టాప్ సెంటర్ నందలి షెల్టర్ రూమ్, మెడికల్ రూమ్, కౌన్సిలింగ్ రూమ్, వంటగది, ఇతర రూములను పరిశీలించారు. రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి బాధితులకు అందుతున్న సేవలు గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది పని విధానం మార్చుకోవాలని, లేనియెడల కఠినమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చెయ్యమని పీడీని ఆదేశించించారు. జాయింట్ కలెక్టర్ వెంట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం నాగమణి వున్నారు.


## ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**వైసీపీ నాయకులు**




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 4)**

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం యొక్క పనితీరు ఎండగడుతూ ప్రజలకు తెలియపరుస్తూ గురువారం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పై వెన్నుపోటు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచెర్ల ధనకోటి, జిల్లా నాయకులు వేమూరి వెంకటేశ్వర్లు(వెంకన్న), నియోజకవర్గ ఐటి వింగ్ అధ్యక్షులు పాలవెల్లి అమర్నాథ్‌రెడ్డి, నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షన్ అధ్యక్షులు మర్లపాటి అధాం వాయిల తిరుపతి (యంపిపి ప్రతినిధి), యూత్ అధ్యక్షుడు అమ్మనబ్రోలు వెంగళరావు, ముస్లిం మైనారిటీల అధ్యక్షుడు సయ్యద్ దస్తగిరి సాహెబ్, వాణిజ్య విభాగ అధ్యక్షుడు పోత్తూరి బాలబ్రమయ్య (బాలాజీ), వివర్స్ అధ్యక్షుడు మల్లు ప్రభాకర్, యస్‌టి సెల్ అధ్యక్షుడు కామంచి రవి, టౌన్ అధ్యక్షుడు సయ్యద్ సుల్తాన్ షరీఫ్, మండల సీనియర్ నాయకులు కూనం ధర్మారెడ్డి, మానం సుబ్బారావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, అమరనేని శ్రీనివాసుల నాయుడు, తాటితోటి ప్రకాశం, సయ్యద్ సాహుల్, దాసరి తిరుపాలు, దాసరి రమేష్, ఎర్రజొన్న మాధవ, కోచర్ల వెంకటేశ్వర్లు, గోళ్ల మాలకొండయ్య, పాకల వెంకటేశ్వర్లు, జంపని అనురాధ, పున్నెపల్లి ఆదినారాయణ, పాకల రమేష్, చిడిపోతు శ్రీధర్ బాబు (ఆచారి), చెంబేటి రేవంత్, ఆలూరి ఏసు బాబు, రాయపాటి సాంషన్, మర్లపాటి సుమన్, ఎండ్లూరి సింహాద్రి, మర్లపాటి ప్రసాద్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఆలూరి మధు, వివిధ గ్రామాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
05.06.26 శుక్రవారం




## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుములను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కాపురం జిల్లా నూతన విద్యుత్‌శాఖ ఎస్ఈ ఎస్ ఏ కరీం

4



## మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో నేడు మెగా గ్రీవెన్స్ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 4)

మార్కాపురం నియోజకవర్గ స్థాయిలో మెగా గ్రీవెన్స్ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్‌లో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ పక్కన ఉన్న శ్రీ శ్రీనివాస ఫంక్షన్ హాల్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటారన్నారు. కావున మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు, రెండు మున్సిపాలిటీల ప్రజలు ప్రతి ఒక్కరు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# పారిశ్రామిక "ప్రకాశం"



- పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ వేస్తున్న జిల్లా యంత్రాంగం
- ఈ నెల 18న గెట్ టు గెదర్
- అనంతరం పెట్టుబడిదారులతో సదస్సు
- ఇక పై ప్రతి 15 రోజులకు ఒకసారి
- నియోజకవర్గ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు
- కార్యాచరణ సిద్ధం చేస్తున్న అధికారులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 4)

విస్తారమైన సహజ సంపద ప్రకాశం జిల్లా సొంతం. మానవ వనరులు కూడా పుష్కలం. వీటిని మిళితం చేసి, సమర్థంగా వినియోగించడం ద్వారా పారిశ్రామికంగానూ జిల్లా ప్రకాశించేలా ప్రత్యేక దృష్టి పెట్టారు కలెక్టర్ పి రాజాబాబు పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను జిల్లాకు ఆహ్వానించి అభివృద్ధిని మరింత వేగవంతం చేసేలా చర్యలు ముమ్మరం చేశారు. ఈ దిశగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ మదన్, ఇతర అధికారులతో గురువారం ప్రకాశం భవనంలో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి, జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి గురించి దిశానిర్దేశం చేశారు. పారిశ్రామిక ప్రగతి కోసం ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు.

**18న గెట్ టు గెదర్ :** పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్రస్థాయిలో మాదిరిగా జిల్లాలోనూ పారిశ్రామికవేత్తలతో ప్రత్యేక సదస్సు నిర్వహించాలని కలెక్టర్ నిర్ణయించారు. దీనికి ముందుగా ఈనెల 18న దాదాపు 200 మంది పెద్ద పారిశ్రామికవేత్తలతో గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించనున్నారు. జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను, ప్రభుత్వం తరఫున అందించే రాయితీలను ఈ సందర్భంగా వారికి వివరిస్తారు.

**ప్రజలకు విస్తృత అవగాహన :** ప్రతి ఇంటి నుంచి కనీసం ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నది ప్రభుత్వ సంకల్పం. ఈ దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సకల మౌలిక వసతులతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పారిశ్రామిక (ఎంఎస్ఎంఈ) పార్కులను అందుబాటులోకి చేస్తోంది. ప్రతి నియోజకవర్గంలోనూ వీటిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తోంది. ఈ నేపథ్యంలో వీటిని సద్వినియోగం చేసుకునేలా జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**అందుబాటులో 328 ప్లాట్లు :** ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో 334 ప్లాట్లను ఏపీఐఐసీ ఆధ్వర్యంలో (తరువాయి 4లో...)



# నేను తప్పు చెయ్యను... చేయనివ్వను

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టం



4

- కావాలని బురద జల్లుతుంటే, చూస్తూ ఊరుకోవాలా?
- ప్రజలకు సుపరిపాలన అందించడమే నా లక్ష్యం
- ఈ రెండేళ్లలో రూ.410 కోట్లతో అభివృద్ధి చేశా
- అభివృద్ధి అజెండాగా 2029 ఎన్నికల్లో పోటీ చేసి గెలుస్తా
- విమర్శించే వారికి ఇదే నా సవాల్
- వెన్నుపోటుదారులెవరో ప్రజలకు తెలుసని వైసిపి పై విమర్శలు
- మీడియాతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 4)

నేను తప్పు చేయను, చేయనివ్వను అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని

4

# ఈతకు వెళ్ళి నలుగురు చిన్నారులు మృతి

## గ్రామంలో తీవ్ర విషాదం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 4)

ఈతకు వెళ్ళి నలుగురు చిన్నారులు మృత్యువాత పడ్డ సంఘటన నగరంలోని చెరువు కొమ్ముపాలెంలో గురువారం చోటు చేసుకుంది. ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు కరేటి



అభిరామ్ (14), కరేటి సుశాంత్ (12), పొదిలి చిన్ను (11), ఇల్లా దినేష్ (10) ఈత కొట్టేందుకు చెరువుకొమ్ముపాలెంలోని చెరువు వద్దకు వెళ్ళారు. ఈత కొట్టేందుకు చెరువులో దిగిన వీరు ప్రమాదవశాత్తు మృతి చెందారన్నారు. చెరువుకొమ్ముపాలెంలో జరిగిన సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు



# జలధార-జల హారతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 4)

ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న "జలధార-జల హారతి" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పిలుపునిచ్చారు. సంతనూతలపాడు నియోజకవర్గం నాగులుప్పలపాడు మండలం, చీర్వానుప్పలపాడు గ్రామ పరిధిలో జలధార - జలహారతి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పంట కాలువల పునరుద్ధరణ పనులను బుధవారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్థానిక ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్‌తో కలిసి స్వయంగా పోక్లైనర్ నడుపుతూ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ వర్షం ద్వారా వచ్చే ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలధార-జలహారతి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించినట్లు తెలిపారు.

నదుల అనుసంధానం లాగే చెరువుల అనుసంధాన కార్యక్రమాన్ని చేపట్టి చెరువులకు సంబంధించిన చెరువుల్లో, ఫీడర్ కెనాల్స్‌లో పుడికతీత పనులు, జంగిల్ క్లియరెన్స్ వంటి చేపట్టడం జరుగుచున్నదన్నారు. జలధార-జలహారతి కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్నందున ప్రజలు కూడా పాల్గొని నీటి సంరక్షణ పనుల్లో భాగాస్వాములు కావాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జలధార-జల హారతి కార్యక్రమం కింద సుమారు 2 వేల పనులకు పైగా పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఉపాధి హామీ కింద చేపట్టే పనుల్లో కూలీల ద్వారా వీలుకాని కంప చెట్లను, దట్టమైన పనులను తొలగించడం వంటి పనులను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టడం జరుగుతుందన్నారు. చీర్వనుప్పలపాడు గ్రామానికి చెందిన నాయకులు అల నాగార్జున తమ స్వంత నిధులతో సుమారు 4.5 కిలోమీటర్ల మేర ఉన్న ఫీడర్ కాలువలో దట్టమైన పొదలను యంత్రాల సహాయంతో తొలగించి కాలువలను పునరుద్ధరించేందుకు ముందుకురావడం సంతోషదాయకమన్నారు. విద్యా దానం ఎంత గొప్పదో, నీటి సంరక్షణ తోడ్పాడు అంతే గొప్పదన్నారు. అలాగే పి4 అనే కార్యక్రమాన్ని అమలు చేసుకోవడం జరుగుచున్నదన్నారు. సమాజంలో మనం జన్మించాం, సమాజంలో మనం పెరిగాం, ఈ సమాజం వల్లనే మనం ముందుకు వచ్చాం కాబట్టి, ఈ సమాజానికి మనం కొంత తిరిగి ఇవ్వాలి అనే నినాదంతో (తరువాయి 4లో...)

## పారిశ్రామిక " ప్రకాశం

అభివృద్ధి చేసి అందుబాటులో ఉంచారు. వీటిలో రూ.11.95 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన ఆరుగురు ఔత్సాహికులకు అధికారులు ప్లాట్లు కేటాయించారు. తద్వారా ప్రత్యక్షంగా వందమంది వరకు ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ జరిగే కార్యకలాపాలను ఆధారంగా చేసుకుని పెద్ద సంఖ్యలో పరోక్షంగా కూడా ఉపాధి లభిస్తోంది. ఈ పార్కులలో మిగిలిన 328 ప్లాట్లలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలను జిల్లాకు రప్పించేలా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. పెట్టుబడిదారులతో ప్రత్యేక సదస్సు ఏర్పాటు చేస్తున్నది.

## గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుములను మర్యాదపూర్వకంగా కలిసిన మార్కాపురం జిల్లా నూతన విద్యుత్‌శాఖ ఎస్ఈ ఎస్ ఏ కరీం

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 4)

గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని మార్కాపురం జిల్లాకు తొలి ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఏ కరీం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో లో వోల్టేజ్ సమస్యలు, సబ్ స్టేషన్ల అవసరత, హైవే పోల్స్, ట్రాన్స్ఫర్ల ఏర్పాటు, రైతులకు అందించే నాణ్యమైన విద్యుత్ వంటి అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏడి, ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నీటికుంటలో పడి నలుగురు చిన్నారులు మృతి

### చిన్నారుల మృతి పట్ల మంత్రి స్వామి తీవ్ర దిగ్భ్రాంతి

(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 4)

ఒంగోలులోని చెరువుకొమ్ముపాలెం వద్ద గురువారం నీటికుంటలో పడి నలుగురు చిన్నారులు మృతి చెందిన ఘటన పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మొదట చిన్నారుల గల్లంతు విషయం తెలుసుకున్న మంత్రి కలెక్టర్, ఎస్పీతో మాట్లాడి గాలింపు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. సాయంత్రానికి చిన్నారుల మరణ వార్త తెలుసుకున్న మంత్రి స్వామి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్నారుల మృతి మనసును తీవ్రంగా కలచి వేసిందన్నారు, పిల్లల్ని కోల్పోయిన తల్లిదండ్రులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వేసవి సెలవుల్లో పిల్లలను చెరువులు, వాగులు వద్దకు వెళ్లకుండా వారిని ఓ కంట కనిపెడుతూ తల్లిదండ్రులు తగిన భద్రత చర్యలు తీసుకోవాలని మంత్రి స్వామి సూచించారు.

# ఈతకు వెళ్ళి నలుగురు చిన్నారులు మృతి

## గ్రామంలో తీవ్ర విషాదం







అందరూ చెరువులో గల్లంతయినట్లు తెలిసిందన్నారు. 10 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లోపు నలుగురు పిల్లలు ఒక గ్రామంలో చెరువులో ప్రమాదవశాత్తు పడి మునిగి మృతి చెందటం కలత చెందామన్నారు. ఓకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందటం






అమలుకున్నాయి. కుటుంబ సభ్యులు బోరున విలపించారు. అది చూసి చుట్టుపక్కల వారు కన్నీటి పర్యంతం అయ్యారు. ఒంగోలు చెరుకుంపాలెంలోని ఊరు చివర గల గుంటల్లో నలుగురు బాలురు ఈత కాయల కోసమని ఉదయం 10 గంటలకు ఇంటి నుంచి వచ్చినట్లు తెలిసిందన్నారు. ఎంతసేపటికి పిల్లలు ఇంటికి రాలేదని అభిరామ్ తల్లి వెతుక్కుంటూ రాగా గుంతల దగ్గర బట్టలు విడిచిన ఆనవాలు ఉన్నాయన్నారు. వెంటనే గుర్తించి బంధువులకు తెలియజేయడంతో వచ్చి చూడగా

జరిగిందని, మరొకరు గిరిజన కుటుంబానికి చెందిన అబ్బాయి అని అన్నారు. వేసవి సెలవులలో పిల్లలు బయటకు వెళ్లి సరదాగా ఈతకు వెళుతుంటారని, ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో ప్రజల్లో అనేక సార్లు అవగాహన కలిగించామన్నారు. అయినా ఇలాంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమన్నారు. సమాచారం తెలిసిన వెంటనే అగ్నిమాపక విపత్తులశాఖ సిబ్బంది ద్వారా గల్లంతైన వారిని

నాలుగు గంటలు వెతికించామన్నారు. ఎంతో శ్రమించి నలుగురు బాలుర మృతదేహాలను బయటకు తీసామన్నారు. మృతి దేహాలను పోస్టుమార్టం కోసం రిమ్స్ కి తరలించామన్నారు. ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని తాలూకా సిఐ విజయకృష్ణ , అగ్రిమాపక సిబ్బంది బాలుర మృతదేహాలను వెలికి తీశారు. ఒంగోలు రిమ్స్‌లో మృతదేహాలను మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ సందర్శించి వారి కుటుంబాలను పరామర్శించారు.

# జలధార-జల హారతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

అనేక మంది ముందుకు వస్తూ ఎవరికీ తోచిన విధంగా వారు సహాయం చేస్తున్నారన్నారు. ఈ స్ఫూర్తితో ఊరికి మంచి జరుతుందన్న ఉద్దేశ్యంతో అల నాగార్జున తమ స్వంత నిధులతో ఫీడర్ కాలువలలో దట్టమైన పొదలను తొలగించేలా ముందుకు రావడం అభినందనీయమన్నారు. గ్రామాల్లోని చెరువులను బాగుచేసి, భూగర్భ జలాల పెంపే లక్ష్యంతో నిర్వహిస్తున్న "జలధార-జల హారతి" కార్యక్రమంలో ప్రజలు, రైతులు, సాగునీటి సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేయాలన్నారు. ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "జలధార-జల హారతి" కార్యక్రమం భూగర్భ జలాలను పెంచడం, నీటి భద్రతను కల్పించడం లక్ష్యంగా అమలు చేయబడుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, ఫీడర్ కెనాల్స్, చెక్‌డ్యామ్‌ల పునరుద్ధరణ, నీటి సంరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. పల్లెపు వాగు నుండి గుండ్లకమ్మ వాగు వరకు, కనపర్తి తిరుమలరావు పొలం నుండి రైల్వే గేటు వరకు, ఉప్పలపాడు చప్టా నుండి ఎస్సి కాలనీ పొలం వరకు మొత్తం మూడు ఫీడర్ కాలువలలో అధికంగా దట్టమైన పొదలు, చెట్ల పెరుగుదల ఉండటంతో, ఈ పనులను ఉపాధి హామీ కూలీల ద్వారా నిర్వహించడం సాధ్యం కాకపోవడంతో, ఈ గ్రామానికి చెందిన అల నాగార్జున తమ స్వంత నిధులతో పై దట్టమైన పొదలను యంత్రాల సహాయంతో తొలగించి కాలువలను పునరుద్ధరించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్‌డిఓ చంద్రశేఖర్ నాయుడు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డ్వామా పిడి జోసెఫ్‌కుమార్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






# నేను తప్పు చెయ్యను... చేయనివ్వను

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టం



పురస్కరించుకుని నియోజకవర్గంలో జరిగిన ప్రగతిని వివరించారు. వైసీపీ నేతల విమర్శలు, ఆ పార్టీ హయాంలో చేసిన మోసాలు, జరిగిన అవినీతిపై మరోసారి విరుచుకుపడ్డారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తూ 18,558 మెజారిటీని కట్టబెట్టిన తరువాత వారికి ఎలా సేవ చేయాలా అనే దాని పైనే నిరంతరం ఆలోచిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో రూ.410 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కందుకూరు మున్సిపాలిటీతో సమానంగా మండలాల్లోనూ పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇంతకు ముందు ఏ ప్రభుత్వంలో ఇంత పెద్ద ఎత్తున పనులు జరిగాయో చెప్పాలని ఆయన ఎదురు ప్రశ్నవేశారు. అవినీతి లేకుండా సుపరిపాలన అందించడమే తన లక్ష్యమని వివరించారు. కేవలం అభివృద్ధిని నమ్ముకుని 2029 ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని, తిరిగి ఎమ్మెల్యేగా గెలిచి, ప్రజాసేవ కొనసాగిస్తానని ఎమ్మెల్యే ధైర్యంగా ప్రకటించారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారందరికీ ఇదే నా సవాల్ అని అన్నారు. తల్లికివందనం, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్లు, పెంచిన పింఛన్లు, డీఎస్సీ, అమరావతి, పోలవరం నిర్మాణాలు, పోర్టులు, ఎయిర్పోర్టులు, లక్షల కోట్ల పెట్టుబడులు, భారీ పరిశ్రమలు, ఎంఎస్‌ఎంఈ పార్కులు, సీఎం రిలీఫ్ ఫండ్, ఇవన్నీ రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలుగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. గంజాయి, గ్రావెల్, భూకబ్జాలు లాంటి ఆరోపణల పై ఎమ్మెల్యే స్పందిస్తూ అవన్నీ కొందరు సృష్టించిన అపోహలుగా కొట్టిపడేశారు. స్వతహాగా తాను తప్పు చేసి మనిషిని కానని, తన చుట్టూ ఉన్నవారు తప్పు చేసినా ఒప్పుకోబోనని కుండబద్దలు కొట్టారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. వైసీపీ పాలనలో జరిగిన దారుణాల పురాణం ప్రజలందరికీ తెలుసని, అప్పట్లో విచ్చలవిడిగా వ్యవహరించిన వారే ఇప్పుడు ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెన్నుపోటు రాజకీయమంటూ చంద్రబాబును వైసీపీ విమర్శించడం పై ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రంగా స్పందించారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడిచింది ఎవరు? బాబాయిని చంపించింది ఎవరు? ఒకసారి కోడికత్తి, ఇంకోసారి గులకరాయి, ఎన్నికలప్పుడు వివేకా హత్య, ఇలా ప్రతిసారి ఏదో ఒక డ్రామాతో ప్రజలను నమ్మించి మోసం చేయటం వెన్నుపోటు కాదా అని ప్రశ్నించారు. సంపూర్ణ మధ్యపాన నిషేధం, ప్రత్యేక హోదా, సిపిఎస్ రద్దు, ప్రత్యేక జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, నాణ్యమైన సన్నబియ్యం సరఫరా, వీటి పై మాట తప్పింది ఎవరన్నారు. గొడ్డలిపార్టీ అక్రమాలు, వెన్నుపోటు రాజకీయాలను ప్రజలు ఇంకా మరిచిపోలేదన్నారు. తమ హయాంలో జరిగిన ఘోరాలను మరిచిపోయి వైసీపీ నేతలు విడ్డూరంగా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తన పై ఎంతో నమ్మకంతో నియోజకవర్గ అభివృద్ధికి విరివిగా నిధులు ఇచ్చి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పార్టీ నేతలు వడ్డేళ్ల రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, చుండూరి శ్రీను, ముచ్చు వేణు, తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) అధ్యక్షుడిగా వల్లంకొండు వెంకటరమణ నియామకం







**షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 4)**
కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) అధ్యక్షుడిగా బద్వేల్ పట్టణానికి చెందిన వల్లంకొండు వెంకటరమణ నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో, మహాసభ గౌరవ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు టి జి వెంకటేష్ ఈ నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ డైరెక్టర్ కె వి సుబ్బారావు, సీనియర్ అడ్వకేట్, మాజీ జిల్లా సంఘం అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్‌ల నేతృత్వంలో ఆర్యవైశ్య ప్రముఖులు కర్నూలులో మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారికి పూలగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. టిజి వెంకటేష్ సమక్షంలో మహాసభ అధ్యక్షులు ఇల్లూరు లక్ష్మయ్య కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం (రూరల్) అధ్యక్షుడిగా వల్లంకొండు వెంకటరమణ పేరును అధికారికంగా ప్రకటించారు.



అనంతరం నూతన అధ్యక్షులు వెంకటరమణతో పాటు పలువురు నేతలు టి.జి. వెంకటేష్, ఇల్లూరి లక్ష్మయ్య లకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. వల్లంకొండు వెంకటరమణ నియామకం పట్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణం నుండి తుమ్మలపెంట సురేష్ బాబు, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, తులసి వెంకట శివ నారాయణ, ప్రముఖ విద్యావేత్త సివి నాగేశ్వరరావు, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్ పాల్గొన్నారు. అలాగే మైదుకూరు నుండి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిశెట్టి ప్రసాద్, మైదుకూరు ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు దొంతు వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కడప జిల్లా ఆర్యవైశ్య మహాసభ రూరల్ అధ్యక్షులుగా నియమితులైన వల్లంకొండు వెంకటరమణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రాష్ట్రస్థాయి నాయకులకు, జిల్లా నాయకత్వానికి, పెద్దలకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతి మండల స్థాయిలోని ఆర్యవైశ్యులందరినీ కలుపుకుంటూ త్వరలోనే ఒక బలమైన నూతన కమిటీని ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తామన్నారు. జిల్లాలో ఎక్కడ, ఏ మండలంలో ఆర్యవైశ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, వాటి పరిష్కారానికి తన శక్త్యాయుధాల వంచన లేకుండా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సమాజ సేవా కార్యక్రమాల్లో రూరల్ విభాగాన్ని ముందుంచడమే తమ లక్ష్యం అన్నారు. రాష్ట్ర, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుల ఆదేశాల మేరకు.. గతంలో కంటే మరింత విస్తృతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రూరల్ పరిధిలో ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వాన్ని గణనీయంగా పెంచి, సంఘాన్ని బలోపేతం చేసేందుకు జిల్లా పెద్దలతో కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు.

## సీఎం సహాయ నిధి నుంచి రూ.12 లక్షలకుపైగా ఆర్థిక సాయం

### ఎమ్మెల్యే ఏలూరి చొరవతో బాధిత కుటుంబాలకు ఊరట



**(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జూన్ 4)**
వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రెండు పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మొత్తం రూ.12,01,460 ఆర్థిక సాయం మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. యద్దనపూడి మండలం పూనూరు గ్రామానికి చెందిన గంధం శశికుమార్, డక్కుమళ్ల పల్లవి దంపతులకు ఏడో నెలలోనే కవల శిశువులు జన్మించారు. తక్కువ బరువుతో పుట్టిన చిన్నారులకు ఎన్ఐసీయూ వెంటిలేటర్ సాయంతో చికిత్స అవసరమని వైద్యులు సూచించడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరిని ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రెండు ఎల్ఓసీల ద్వారా రూ.10 లక్షల ఆర్థిక సాయం మంజూరు చేయించారు. అలాగే మార్టూరు మండలం బొల్లాపల్లి గ్రామానికి చెందిన చింతలపూడి వెంకటేశ్వర్లు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. బైపాస్ శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించడంతో ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను సంప్రదించారు. ఎమ్మెల్యే చొరవతో సీఎం సహాయ నిధి నుంచి రూ.2,01,460 విలువైన ఎల్ఓసీ మంజూరైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, పేద కుటుంబాలు వైద్య ఖర్చుల భారం వల్ల ఇబ్బందులు పడకుండా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. అత్యవసర వైద్య చికిత్స అవసరమైన ప్రతి అర్హ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కవల శిశువులు, వెంకటేశ్వర్లు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అత్యవసర పరిస్థితుల్లో ఒకే రోజులో ఎల్ఓసీలు మంజూరు అయ్యేలా కృషి చేసిన ఎమ్మెల్యే ఏలూరికి బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి.

## అంగరంగ వైభవంగా వాస్తు శిక్షణా తరగతులు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జూన్ 4)**
ఉమ్మడి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ ఆధ్వర్యంలో మార్కాపురం శ్రీశ్రీ శ్రీ జడల పిచ్చయ్య స్వామి వారి మఠంలో పరిషత్తు కార్యవర్గ రెండవ ఆత్మీయ సమావేశం, వాస్తు శిక్షణా తరగతులు రెండు రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ సిద్ధాంతి బ్రహ్మశ్రీ ఇడమకంటి జనార్ధన శివాచార్య మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లా వాళ్లు కూడా ఈ కార్యక్రమానికి వచ్చి క్షుణ్ణంగా అధ్యయనం చేసి శ్రద్ధగా ప్రతినిత్యం అధ్యయనం చేస్తూ సమాజంలో గుర్తింపు పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ బ్రహ్మశ్రీ గోనుగుంట నాగేశ్వరశర్మ, బ్రహ్మశ్రీ గోనుగుంట మోహన కృష్ణశాస్త్రి, అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోతులూరి శివబ్రహ్మాచార్యులు, ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ కడియంపాటి గౌరీశంకర్, కార్యనిర్వాహక అధ్యక్షులు బ్రహ్మశ్రీ వేల్పూరి రామారావు, కోశాధికారి బ్రహ్మశ్రీ నూతక్కి శివకృష్ణమాచార్యులు, బ్రహ్మశ్రీ ఆకుమల్ల మోహనరావు, ఉపాధ్యక్షులు బ్రహ్మశ్రీ వడ్లమాను సుబ్రహ్మణ్యాచార్యులు, ఉపకోశాధికారి బ్రహ్మశ్రీ కోవూరి జగదీశ్వరాచార్యులు, బ్రహ్మశ్రీ చెన్నుపల్లి యామలేశ్వరాచార్యులు, బ్రహ్మశ్రీ ముత్తులూరి లలితా ప్రసాద్, బ్రహ్మశ్రీ పెసరపాటి వెంకటరమణ శాస్త్రి, బ్రహ్మశ్రీ జంధ్యాల ధనుంజయాచార్యులు, బ్రహ్మశ్రీ ముత్తులూరి భార్గవ్ శర్మ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

## జూన్7న ఏపీజిఈఏ పర్చూరు తాలూకా నూతన కమిటీ ఎంపిక

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జూన్ 4)**
ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పర్చూరు తాలూకా నూతన కమిటీ ఎంపికకు షెడ్యూలు విడుదల చేసినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బాపట్ల జిల్లా హాట్-హాక్ కమిటీ చైర్మన్ జివివి రాఘవరెడ్డి, జిల్లా కన్వీనర్ పసుమర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి ,శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పర్చూరు తాలూకా కమిటీ ఎంపికకై ముడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రస్తుత కమిటీ స్థానంలో నూతన కమిటీ ఏర్పాటుకు జూన్ 7న కారంచేడు మండలం యార్లగడ్డ వారి కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎన్నికల అధికారులుగా వేటపాలెం వైద్యశాల హెల్త్ సూపర్వైజర్ జె.సుధాకర్,అక్కయపాలెం ఫిషరీస్ అసిస్టెంట్ ఎన్‌పి పుల్లారావు వ్యవహరించనున్నరని తెలిపారు. నామినేషన్స్ జూన్ 7 ఆదివారం ఉదయం 9 నుండి 11 గంటల వరకు, నామినేషన్ వెరిఫికేషన్ ఉదయం 11 నుండి 12 గంటల వరకు, నామినేషన్ ఉపసంహరణ అనంతరం మధ్యాహ్నం 1 నుండి 2 గంటల వరకు పోలింగ్ నిర్వహిణ అనంతరం ఫలితాలు విడుదల చేయ్యనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల నందు పర్చూరు తాలూకా ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా అయిన కోరారు.

## గంధ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 4)**
గుడ్లూరు మండలం తెట్టు గ్రామంలో గురువారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ సయ్యద్ సుల్తాన్ బీబీ 134వ గంధ మహోత్సవానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీ ఆహ్వానంతో ఎమ్మెల్యే దర్గాను సందర్శించి గంధ లేపన కార్యక్రమంలో పాల్గొన్నారు. గంధ మహోత్సవాన్ని అందరూ కలిసిమెలిసి సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వేలాదిగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఇంకా తాగునీటి వసతి, పార్కింగ్, ఇతర సౌకర్యాలను ఎమ్మెల్యే పరిశీలించారు. దర్గా ప్రెసిడెంట్ షేక్ సుల్తాన్ షరీఫ్, టిడిపి నాయకులు పెదబాబు, సుల్తాన్ బాషా, బడే సాహెబ్, జిలాని, బుజ్జి, అహ్మద్ షరీఫ్, సుల్తాన్ బాషా, మద్దసాని శ్రీను, మద్దసాని వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, తలకాయల శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంతి ఎల్ఎఫ్ఎల్ ఉపాధ్యాయులు రోశి రెడ్డి మృతి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 4)
పొదిలి, మరిపూడి మండలాల్లో సుదీర్ఘకాలం ఉపాధ్యాయ వృత్తిలో విశేష సేవలు అందించిన దొడ్డ రోశిరెడ్డి (82) వయోభారంతో గురువారం తను చాలించారు. 30 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా ఉపాధ్యాయులతో సేవలందించిన ఆయన పొదిలి మండలం





చూడలేదు పాఠశాలలో2003 జూన్ 30న పదవి విరమణ చేశారు. రోసిరెడ్డి మరణ వార్త తెలిసిన విశ్రాంత ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్థానిక బ్యాంక్ కాలనీలో ఆయన స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ఉపాధ్యాయ వృత్తికి చేసిన సేవలను గుర్తుచేసుకొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అనికాళ్ళ వీరారెడ్డి, ఏ బాదుల్లా, మదార్ వలి, మండల నాయకులు ముక్కు పెద్దిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు దోర్నాల వరలక్ష్మమ్మ, బీరం నర్సారెడ్డి, చేగిరెడ్డి రమణారెడ్డి, చిలక శ్రీనివాసులు, కేజే మోహన్‌రావు, ముక్కు వెంకట్‌రెడ్డి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొని నివాళులర్పించారు.

## నలుగురు చిన్నారుల మృతి పై ఎమ్మెల్యే దామచర్ల దిగ్భ్రాంతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 4)
ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెరువుకొమ్ముపాలెం గ్రామంలో నలుగురు చిన్నారులు నీటికుంటలో పడి మృతి చెందిన విషాద ఘటన పట్ల ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి తెలుసుకున్న వెంటనే బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిన్నారుల మృతి అత్యంత బాధాకరమని పేర్కొన్న ఎమ్మెల్యే, వారి కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మృతి చెందిన చిన్నారుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించిన ఆయన, వారి కుటుంబ సభ్యులు ఈ తీరని విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని పొందాలని ఆకాంక్షించారు.

## సుధాకర్‌రెడ్డి పదవీ విరమణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 4)
గిద్దలూరు పట్టణంలోని శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన పాలుగుళ్ళ సుధాకర్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొని పాలుగుళ్ల సుధాకర్‌రెడ్డి, సరస్వతిని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బాధ్యత, నిబద్ధతతో ఉద్యోగం చేస్తూ సేవలు అందించారు. ఇక పై మీ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి జీవించాలని, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు దప్పిలి కాశిరెడ్డి, దప్పిలి భాస్కర్‌రెడ్డి, పాలుగుళ్ల ప్రతాపరెడ్డి, శివారెడ్డి , పార్లమెంట్ ట్రెజరర్ అంబవరం శ్రీనివాస్‌రెడ్డి, నల్లబోతుల అశ్విన్ కుమార్, తదితరులు పదవీ విరమణ మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

# 48 మందికి రూ.25.64 లక్షల ఆర్థిక సహాయం

### పేదలను ఆదుకోవడంలో ముందంజలో కూటమి ప్రభుత్వం
### కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 4)
ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందజేసిన చెక్కులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గుడ్లూరు మండలానికి చెందిన 17 మందికి 9,02,318 రూపాయలు, లింగసముద్రం మండలానికి చెందిన 5 మందికి 2,64,104 రూపాయలు, ఉలవపాడు మండలానికి చెందిన 14 మందికి 7,86,657 రూపాయలు, వలేటివారిపాలెం మండలానికి చెందిన 12 మందికి 6,11,563 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు. మొత్తంగా 36వ విడతలో భాగంగా 48 మందికి 25, 64,642 రూపాయల సహాయాన్ని ఇంటూరి నాగేశ్వరరావు అందించారు. ఇప్పటివరకు 35 విడతలలో 1313 మంది లబ్ధిదారులకు రూ.10.42 కోట్ల రూపాయలు సహాయం చేయగలిగామని వెల్లడించారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదల జీవితాలకు వెలుగునిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకానికి క్రమం తప్పకుండా అధిక మొత్తంలో నిధులు



కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గుర్తు చేశారు. కందుకూరు నియోజకవర్గంలో పార్టీలతో సంబంధం లేకుండా, సహాయం కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కందుకూరు నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. సహాయాలు అందుకున్న లబ్ధిదారుల ఆరోగ్య పరిస్థితి గురించి ఎమ్మెల్యే తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని గుర్తుంచుకోవాలని సూచించారు. లబ్ధిదారులు కూడా తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, లింగసముద్రం మండల అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ మున్నా, పార్టీ నేతలు వడ్డేళ్ల రవిచంద్ర, రాయపాటి శ్రీనివాసరావు, చుండూరి శ్రీను, ముచ్చు వేణు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలకు నిరసనగా జూన్ 9న జిల్లాలో రాస్తారోకోలు విజయవంతం చేయండి

### వామపక్ష పార్టీల పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 4)



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల, నిత్యావసర వస్తువుల ధరల భారంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నిరసిస్తూ జూన్ 9న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే రాస్తారోకో కార్యక్రమంలో భాగంగా జిల్లాలో రాస్తారోకోలు విజయవంతం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు ఒంగోలులోని సుందరయ్య భవనంలో గురువారం సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్), సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీల ఉమ్మడి సమావేశం జరిగింది. సమావేశంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నిరంతరం పెంచుతూ ప్రజలపై భారం మోపుతోందని నాయకులు తీవ్రంగా విమర్శించారు. నాయకులు మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు అనేక రెట్లు పెరిగాయని, వంటగ్యాస్ ధరలు సామాన్య ప్రజలకు అందనంత ఎత్తుకు చేరాయని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గిన సందర్భాల్లో కూడా ప్రజలకు ప్రయోజనం చేకూర్చకుండా కేంద్ర ప్రభుత్వం భారీ పన్నులు విధించి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూరుస్తోందని విమర్శించారు.దేశంలో నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల రోజురోజుకూ తీవ్రమవుతున్నాయని, రైతులు, వ్యవసాయ కార్మికులు, కార్మిక వర్గాలు, చిన్న వ్యాపారులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి సరైన మద్దతు లేకపోవడం, ఎరువులు, విత్తనాలు, డీజిల్ ధరలు పెరగడం వల్ల రైతులపై అదనపు భారం పడుతోందన్నారు. ఇటీవల విడుదల చేసిన కరపత్రంలో పేర్కొన్నట్లుగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు గత పన్నెండు సంవత్సరాల్లో విపరీతంగా పెరిగాయని, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలు, ఇతర పన్నుల ద్వారా లక్షల కోట్ల రూపాయలు ప్రజల జేబుల నుంచి వసూలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో కార్పొరేట్ సంస్థలకు భారీ పన్ను రాయితీలు కల్పించడం ప్రజా వ్యతిరేక చర్యగా అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కోడ్లు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తుల విక్రయం, ప్రజా సంక్షేమ రంగాలపై కోతలు వంటి విధానాలు దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల జీవన ప్రమాణాలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎస్.కే. మాబు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జి.వి. కొండారెడ్డి, చీకటి శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఆర్.వెంకట్రావు, వీరారెడ్డి, దాసరి అంజయ్య, సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి, జిల్లా నాయకులు లలితకుమారి, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పందేటి మోహన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ఏకగ్రీవంగా జూన్ 9న జిల్లా వ్యాప్తంగా జరిగే రాస్తారోకో కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్ణయించింది. ప్రజలపై మోపుతున్న ధరల భారాన్ని తగ్గించాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, కార్మిక–రైతు వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, యువత, మహిళలు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున జూన్ 9న జరిగే రాస్తారోకో కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి.

# పొదిలిలో ఘనంగా గానగంధర్వులు ఎస్పీ బాలసుబ్రమణ్యం జయంతి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 4)
పొదిలిలోని స్థానిక త్యాగరాజ నగర్‌లో ఏర్పడిన చైతన్య కళా స్రవంతి వ్యవస్థాపకులు శ్రీకంఠం నాగరాజా (నాగశ్రీ) ఆధ్వర్యంలో ప్రముఖ సినీ గాయకులు పద్మశ్రీ శ్రీపతి పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం 81వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన సినీ రంగానికి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన పాడిన పాటలను గాయకులు ఆలపించారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళా స్రవంతి వ్యవస్థాపకులు శ్రీకంఠం నాగరాజారావు (నాగశ్రీ) హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి అశోక్ బండి, షేక్ బాజీ కరీముల్లా, గాయకులు కోటేశ్వరరావు, ప్రసూనా, షకీలా, నాగమణి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఫిషింగ్ హార్బర్ రూ.441 కోట్లు తెచ్చినట్లే
# అంబేడ్కర్ ఆడిటోరియానికి రూ.4 కోట్లు కూడా తేవాలి

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌ను కోరిన దళిత నేత నీలం నాగేంద్రరావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 4)

కొత్తపట్నం మండలం పల్లెపాలెం ఫిషింగ్ ఆర్బర్ అభివృద్ధికి రూ.441.88 కోట్లు నిధులు విడుదల చేయించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఒంగోలు అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి రూ.4 కోట్లు అయినా మంజూరు చేయించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేందర్రావు కోరారు. గురువారం స్థానిక సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తొందరగా 1996వ సంవత్సరంలో ఒంగోలు నెల్లూరు బస్టాండ్ వద్ద గల మున్సిపల్ స్థలాన్ని అంబేద్కర్ ఆడిటోరియం గా నిర్మించడానికి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అప్పట్లో సాంఘిక సంక్షేమశాఖ ద్వారా రూ.90 లక్షలు మంజూరు చేశారు. అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి పనులు ప్రారంభమైన దశలో ఒంగోలు మున్సిపాలిటీ వారు అంబేద్కర్ ఆడిటోరియం నిర్వాహణలో ఉండాలన్నారు. అలాగే అంబేద్కర్ ఆడిటోరియం నిర్మించకూడదనే కుట్రతో అంబేద్కర్ మునిసిపల్ ఆడిటోరియంగా పేరు మార్చాలని అప్పటి ప్రభుత్వ పెద్దలు పన్నాగం పన్నారు. అంతటితో అంబేద్కర్ ఆడిటోరియం ప్రారంభం దశలోనే ఆగిపోయింది అన్నారు.తరువాత ప్రభుత్వం కేటాయించిన అంబేద్కర్ ఆడిటోరియం నిధులను మరల ప్రభుత్వం వెనక్కి తీసుకుందన్నారు. అప్పటినుండి అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణం జరపాలని జిల్లా దళితులు ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో 2015 వ సంవత్సరంలో అప్పటి కలెక్టర్ విజయ్ కుమార్ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి సంకల్పించారన్నారు. 2015 వ సంవత్సరం ఫిబ్రవరి నెల ఏడో తేదీన అప్పటి జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు సాంఘిక సంక్షేమ శాఖ గిరిజన సంక్షేమ శ్రీశాఖ మంత్రి రావేల కిషోర్ బాబు రూ.3 కోట్ల అంచనాలతో శంకుస్థాపన కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. కానీ అప్పటి తెలుగుదేశం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడి అంబేద్కరాడిటోరియం శంకుస్థాపన కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా అంబేద్కర్ ఆడిటోరియం ప్రారంభానికి వచ్చిన రావెల కిషోర్ బాబు తీవ్ర ఆవేదన మనస్థాపానికి గురై తిరిగి వెళ్ళిపోయారన్నారు. అప్పటినుండి అంబేద్కర్ ఆడిటోరియం ఏర్పాటు చేస్తామని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి మరియు ప్రస్తుత తెలుగుదేశం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావులు అంబేద్కర్ జయంతి సభల్లో హామీ లిస్తూనే ఉన్నారన్నారు. మధ్యలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు అంబేద్కర్ ఆడిటోరియం స్థలంలో వేరే నిర్మాణాలు జరపటానికి ఒక్కటి ఒంగోలు మున్సిపల్ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ కలిసి ప్లాన్ చేశారన్నారు. కావున 3 ఏళ్లుగా అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణం కోసం జిల్లాలోని దళిత ప్రజలందరూ ఎదురుచూస్తున్నారన్నారు. 11 సంవత్సరాల క్రితం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు తో శంకుస్థాపన జరిగిన అంబేద్కర్ ఆడిటోరియానికి నాలుగు కోట్లైన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మంజూరు చేయించాలన్నారు. కొత్తపట్నం మండలం పల్లెపాలెం ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి రూ.441.88 కోట్లు మంజూరు చేయించిన ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అంబేద్కర్ ఆడిటోరియం నిర్మాణానికి కనీసం రూ.4 కోట్లు అయినా మందూరు చేయించాలని నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు.

# గోనసపూడిలో ఒక నెల–ఒక గ్రామం నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 4)

ప్రజలు తమ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ లేదా మండల కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నేరుగా వారి ఊరికే రెవెన్యూ అధికారులు వచ్చి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ఒక నెల–ఒక గ్రామం–నాలుగు దఫాలుగా గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహిస్తున్నాట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. మండలంలోని గోనసపూడి గ్రామంలో గురువారం ఒక నెల– ఒక గ్రామం–నాలుగు దఫాలుగా గ్రామ సందర్శన కార్యక్రమంలో భాగంగా మండల తహశీల్దార్ అధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలో వివిధ సమస్యల పై 5 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జె ప్రభాకరరావు, సర్వేయర్ సజ్జ లోకేష్, విఆర్ఓలు పి నాగరాజురెడ్డి, దానియేలు, రైతులు పాల్గొన్నారు.

# మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు, ఆర్యవైశ్య ప్రముఖులు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 4)

మంత్రాలయ క్షేత్రంలో వెలసిన కలియుగ కల్పవృక్షం శ్రీ రాఘవేంద్ర స్వామి వారిని గురువారం తెల్లవారుజామున పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ప్రోటోకాల్ పరిధిలో స్వామివారిని దర్శించుకున్న వారిలో తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెంకట శివ నారాయణ, అడ్వకేట్ పత్తి నాగేంద్రప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) తుమ్మలపెంట రామకృష్ణ సృజన్, తదితరులు ఉన్నారు. ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు,అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరికి వేద పండితులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. దర్శనానంతరం ఆలయ అధికారులు వీరికి స్వామివారి శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం కాదు..... బూటక ప్రభుత్వం

### ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఏవి?
### రెండేళ్ల నుండి వెన్నుపోటుకు గురైన రాష్ట్ర ప్రజలు
### మార్కాపురం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 4)

మండల కేంద్ర మైన తర్లుపాడు లోని స్థానిక బస్టాండ్ కేంద్రంలో వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి పిలుపు మేరకు 'వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తి' ఆయన సందర్భంగా వైయస్సార్ పార్టీ శ్రేణులు వినూత్న నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అన్నా వెంకట రాంబాబు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే అన్న వెంకట రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటం ప్రభుత్వం అనేకరకాల వాగ్దానాలు చేసి గద్దెనిక్కి ఇప్పటికి రెండేళ్ళు కావస్తున్నా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏ మాత్రం నెరవేర్చారో చెప్పాలన్నారు. ఇది కూటమి ప్రభుత్వం కాదు, ప్రజలను మోసం చేసే బూటక ప్రభుత్వం అన్నారు. అనంతరం వైసిపి శ్రేణులతో కలిసి మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేసుకుంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన ర్యాలీలో స్థానిక వైసిపి నాయకులు మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డి, కోప్షన్ షేక్ అక్బర్ వలి, స్టేట్ మైనార్టీ సెక్రటరి దూదేకుల పెద్ద మస్తాన్, మాజీ సర్పంచ్ ఎక్కంటి రామిరెడ్డి, వైసిపీ మండల నాయకులు దేవిరెడ్డి రమెష్‌రెడ్డి, దేవిరెడ్డి భాస్కరరెడ్డి, కుందురు సత్యనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ దుర్భేసుల మీరయ్య, మాజీ సర్పంచ్ జాన్ రత్నం, పల్లెపోగు ఎబినేజర్, వైసిపీ కార్యకర్తలు పాల్గొన్నారు.








# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తి

### మోసపూరిత హామీలు నెరవేర్చని చంద్రబాబు
### డీఎస్సీలో నిరుద్యోగ పోస్టులను అమ్ముకున్న
### వెన్నుపోటు చంద్రబాబు






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 4)

చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపూరితమైన హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారని వైసిపి మాజీ ఎమ్మెల్యే మార్కాపురం ఇన్చార్జి అన్నా రాంబాబు అన్నారు. మార్కాపురం పట్టణ కేంద్రంలో గురువారం చంద్రబాబు వెన్నుపోటు రెండేళ్లు పూర్తి ఆయన సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అన్న రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని నేటికీ అమలు చేయకుండా తల్లి బుల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిన ధోరణిలో చంద్రబాబు ఉన్నాడన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీని ఒక్కటంటే ఒక్కటి నెరవేర్చకుండా అప్పం గడుపుతున్నారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాల్సిన ముఖ్యమంత్రి ముఖ్య మంత్రి తనయుడు ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ డీఎస్సీలో నిరుద్యోగులకు ఇవ్వాల్సిన ఉద్యోగాలు అప్పనంగా వారికి నచ్చిన వారికి అమ్ముకోవడం కాసులు కురిపించిన వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన కూటమి ప్రభుత్వంలో రోజు రోజుకు ఎక్కువైపోతుంది అన్నారు. ప్రజలు చంద్రబాబు నమ్మి ఓట్లు వేసినందుకు ప్రజలకు బాగానే వెన్నుపోటు పొడిచారన్నారు. అనంతరం వాల్‌పోస్టర్లను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జంకే వెంకటరెడ్డి, మాజీ రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ షంషీర్ అలీబేగ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోలమర్రి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనున్న అటవీ భూములను గుర్తించి సమగ్రంగా నివేదికలు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 4)

జిల్లాలోనున్న అటవీ భూములను గుర్తించి సమగ్రంగా నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాజాబాబు, జిల్లా అటవీ శాఖాధికారి వినోద్‌కుమార్‌తో కలసి, సంబంధిత రెవెన్యూ అధికారులతో జూమ్ కాన్ఫెరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డులలో అడవులుగా నమోదు చేయబడిన భూములు, గెజిట్ నోటిఫికేషన్లు, బ్లాక్ మ్యాప్‌లు, అటవీ బ్లాక్‌ల డిజిటైజేషన్, జియో–రిఫరెన్సింగ్‌తో పాటు, క్షేత్రస్థాయి ధృవీకరణ చేయాలన్నారు. అదే విధంగా జిల్లాలో నోటిఫైడ్ అడవులు, అన్–నోటిఫైడ్ అడవుల వివరాలను గుర్తించి సమగ్రంగా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫెరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, సంబంధిత రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రుణ ప్రణాళిక అమలు లక్ష్యసాధనలో ముందంజలో ఉండాలి

జిల్లా కలెక్టర్ విజయ సునీత



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, జూన్ 4)

రుణ ప్రణాళిక అమలు, లక్ష్యసాధనలో ముందంజలో ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో డిఆర్‌డీఏ, మెప్మా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుణ ప్రణాళిక లబ్ధిదారులను గుర్తించడం, పంపిణీ చేయడం వంటి అంశాల్లో వెనుకబడి ఉన్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్వాక్రా సమావేశాలను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వం ద్వారా ఆయా గ్రూపులకు వచ్చే లోన్లను సక్రమంగా పంపిణీ చేసి ప్రజల సంతృప్తి మేరకు పనిచేయాలని ఆదేశించారు. ఐవీఆర్ఎస్ సర్వేలోనూ ఈ శాఖకు సంబంధించి అసంతృప్తి ఎక్కువగా ఉందని దాన్ని సరి చేసుకొనే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దీంతో పాటు మెప్మా సిబ్బంది పనితీరు కూడా సరిగా లేదన్నారు. పట్టణాల్లో జీవనోపాదులు గుర్తించడం, బ్యాంకు లోన్స్ మంజూరు చేయడం, బుక్ కీపింగ్, ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయడంలో కొన్ని ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నారని వివరించారు. వీటన్నింటినీ సరిచేసుకొని పని చేయాల్సిన బాధ్యత అందరి అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడీ బి శివనారాయణ, ఏపీ డి నీలకంఠారెడ్డి, డీపీఎం దానం, మెప్మా పీడీ వి విజయలక్ష్మి, జిల్లాలోని అన్ని మండలాల ఏపీఎంలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనిలో మార్పులు తగదు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూన్ 4)

ఉపాధి హామీ పనిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మార్పులు చేయటం తగదని సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మన్నేటికోట గ్రామంలో గంగమ్మ గుడి వద్ద జరుగుతున్న ఉపాధి పనిని పరిశీలన చేశారు. ఉపాధి కూలీలు ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జీవీబీ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఎండలు తీవ్రంగా ఉన్నప్పటికీ సమ్మర్ అలవెన్స్ ని కోత విధించడం సరికాదన్నారు. ఉపాధి కూలీలకు రెండుపూటలా మస్టర్ వేసే విధానాన్ని రద్దు చేయాలని, కూలీలకు ఫేస్ యాప్‌ను తీసేయాలని, రోజు కూలి 700 ఇవ్వాలని, 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి పదివేల కోట్లు బడ్జెట్ లో కేటాయింపులు చేయాలన్నారు. గతంలో మేట్లకి ఇచ్చే రాయితీలు అన్ని తీసేసారని అన్నారు. పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పనిని బలోపేతం చేసేందుకు పాలకులు కృషి చేయాలని, లేనట్లయితే కూలీల సమీకరించి ఉద్యమాన్ని చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ పర్యటనలో జి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, పొట్టేళ్ల కృష్ణవేణి, శ్రీదేవి, నరేంద్ర కుమారి, పావని, ఫీల్డ్ అసిస్టెంట్ పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమంలో మొక్కలు నాటిన గుడ్ హెల్ప్ ఫౌండేషన్

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 4)

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు గురువారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ఏక్ పేడ్ మా కే నామ్" పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ "ఏక్ పేడ్ మా కే నామ్" (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమాన్ని 2024 జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ తల్లితో కలిసి లేదా తమ తల్లి జ్ఞాపకార్థం వారి పేరు మీద కనీసం ఒక మొక్కను నాటి, ప్రకృతి పట్ల తమ కృతజ్ఞతను చాటుకోవాలని ఈ ఉద్యమం పిలుపునిస్తోందని పేర్కొన్నారు. ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా బాధ్యత తీసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాల్సిన ఉద్యమమని అన్నారు. చెట్లు ప్రాణవాయువును అందిస్తూ భూమిని, పర్యావరణాన్ని సంరక్షిస్తాయని, ప్రకృతిని కూడా మాతృమూర్తిగా భావించి మొక్కలు నాటడాన్ని ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తోందని తెలిపారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు మాట్లాడుతూ ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ నియమాలు 2026ను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, చెత్తను తడి, పొడి వ్యర్థాలుగా వేరు చేసి సరైన విధంగా నిర్వహించడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించారు.



## ఘనంగా బాలు జయంతి వేడుకలు సినీ సంగీత విభావరి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 4)

గాన గంధర్వుడు పండితారాధ్యుల బాలసుబ్రమణ్యం 80వ జయంతి సందర్భంగా బాలు కళా సమితి ఆధ్వర్యంలో స్థానిక సివిఎన్ రీడింగ్ రూమ్‌లో బాలూ పాటలతో నిర్వహించిన సినీ సంగీత విభావరి వీనుల విందు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య పాల్గొని ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం చిత్రపటానికి సి.వి.ఎన్ రీడింగ్ రూమ్ సెక్రటరీ రాధాకృష్ణ, గాయని గాయకులు, కళాకారులతో కలిసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాలు తన సినీ ప్రయాణంలో 16 భాషల్లో 40 వేలకు పైగా పాటలు పాడి పద్మ విభూషణ్ లాంటి అత్యుత్తమ పురస్కారాన్ని అందుకోవడమే గాక, ఆరు జాతీయ అవార్డులను అందుకున్నారని దామచర్ల సత్య అన్నారు. ఈ కార్యక్రమంలో బాలూ కళా సమితి అధ్యక్షులు పోలవరపు అజయ్ బాబు, గాయనీ, గాయకులు రసూల్ (విజయవాడ), వీణ (హైదరాబాద్), మనోహర్ (ఒంగోలు), పూర్ణిమ (ఒంగోలు) ఆలపించిన గీతాలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశాయి. కీబోర్డు పై నరసింహ, ఫ్లూట్ పై కోటి, రిథంపాడ్ పై సాగర్, వాద్య సహకారం అందించారు. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొని చక్కటి సంగీత విభాగం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.




## ఆవులూరిని పరామర్శించిన రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 4)


ఇటీవల కేదార్నాథ్ యాత్రకు వెళ్ళి అనుకోకుండా స్థానిక మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు ఆవులూరి నాగేశ్వరి అకాల మరణం పొందారు. ఈ సందర్భంగా గురువారం వారి కుటుంబాన్ని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ పరామర్శించారు. స్థానిక విశ్వనాథపురం ఒకటో లైన్‌లో వారి స్వగృహంలో నాగేశ్వరి భర్త సీనియర్ టిడిపి నాయకులు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమందను కలిసి జరిగిన సంఘటన పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డివి కృష్ణారెడ్డి, నాయకులు వైవి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కంద్రావారిపాలెం గ్రామంలో పూజలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 4)

కంద్రా వారి దేవరకొలుపులు సందర్భంగా దేవర గుడి వద్ద కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులందరిని పేరు పేరునా పలకరించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు కంద్రా మాల్యాద్రి, నల్లూరి వీరరాఘవులు, కంద్రా నరసయ్య, కంద్రా హరిబాబు, కంద్రా శ్రీను, కంద్రా సురేష్, తదితరులు పాల్గొన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com